# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయిస్

బి.ఎస్.ఎన్.ఎల్. (రిజిష్టర్ నెం. 4906)

హైదరాబాద్ టెలికాం జిల్లా బ్రాంచ్ - హైదరాబాద్.

సర్క్యులర్ నెం. 2/2024 తేది. 12-02-2024

డియర్ కామ్రేడ్స్,

తేది. 03.02.2024 న సి.ఎం.డి. గారు అహ్మదాబాద్లో, బి.ఎస్.ఎన్.ఎల్. ఎగ్జిక్యూటివ్ / నాన్ ఎగ్జిక్యూటివ్ యూనియన్లతో సమావేశము జరిపి కొన్ని విషయాలలో తన దైన పద్ధతిలో సమాధానము ఇచ్చారు. దాని ప్రకారము కొన్ని ముఖ్యమైన విషయాలు మీకు తెలియపరుచున్నాము.

1. 3వ వేజ్ రివిజన్పై మాట్లాడుతూ ఐ.టి.ఐ. ఎం.టి.ఎన్.ఎల్. బి.ఎస్.ఎన్.ఎల్. బి.బి.ఎన్.ఎల్. వంటి పి.యస్.యు.లలో పరిస్థితిని వివరిస్తూ వాటిలో కూడా పే రివిజన్ జరగలేదు. దీనిపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయించాలని తెలియచేశారు. అంటే ఈ కంపెనీలు లాభాల బాటలో లేవు కనుక నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం పై పెట్టారు. అంతకు ముందు ఒక సమావేశములో మన మంత్రి గారు మాట్లాడుతూ జూలై / ఆగస్టు 2024 వరకు 20% రెవెన్యూ పెంచాలని చెప్పి దాని తర్వాత ఆలోచిస్తామని చెప్పారు. ఇప్పుడు మన సి.ఎం.డి. గారు మాట్లాడుతూ మన బి.ఎస్.ఎన్.ఎల్.లో స్టాఫ్ ఎక్కువగా వున్నారు. కావున వారిని 25% తగ్గించాల్సిన అవసరం వుందని చెప్పారు. ఇది చెబుతూ 2వ వి.ఆర్.ఎస్ వచ్చే ప్రశ్నేలేదని ఖరాఖండీగా చెప్పారు.

2. రెవెన్యూ పెరగాలంటే 4 జి లేదని మన వారు చెప్పగా డిసెంబర్ 2024 నాటికి 4జిని వాడుకలోనికి తెస్తామని చెప్పారు. ఈ మాట గత 3 సం॥ల నుండి వింటున్నాము. ప్రభుత్వము బి.ఎస్.ఎన్.ఎల్.లో స్పెక్ట్రమ్ గూర్చి 2023 -2024 సం॥ లో రూ. 52,937 కోట్లు ఇచ్చారని 2024 -2025 సం॥కి రూ. 82,916 కోట్లు స్పెక్ట్రమ్ గూర్చి కేటాయించారని పేపర్లలో చూస్తున్నాము.

3. కారుణ్య నియామకాలు ఇవ్వలేమని చెప్పుతూ కానీ ఆ కుటుంబాలకు ఆర్థిక సహాయం గురించి ఆలోచిస్తున్నామని చెప్పారు.

4. బి.ఎస్.ఎన్.ఎల్. ఉద్యోగులకు ఓల్డ్ పెన్షన్ స్కీమ్పై బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్మెంట్ ఏమీ చేయలేమని చెప్పారు.

5. స్టాఫ్ యొక్క సాంక్షన్ స్ట్రెంత్ను బట్టి ఎట్టి పరిస్థితులలో పెంచడం ఈ పరిస్థితిలో వీలుకాదని చెప్పారు. పై విషయాలను పరిశీలిస్తే బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్ మెంట్ యొక్క వైఖరి మొత్తం ఔట్ సోర్సింగ్ విధానంపై ఆధారపడినట్లు వుంది. దేశంలో చాలా ఎక్చేంజిలను మూసివేస్తున్నారు. అంటే ప్రభుత్వము బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్మెంట్ యొక్క ప్రేమ మిగిలిన ఉన్న ఉద్యోగుల మీద లేదని, కేవలం బి.ఎస్.ఎన్.ఎల్. ఆస్తులపై వుందని తెలుస్తుంది.

తేది. 09-02-2024న బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్మెంట్కు ఎన్.ఎఫ్.టి.ఇ. ఇచ్చిన నోటీసుకు స్పందిస్తు సమావేశం జరిగినది. దానిలో డైరెక్టర్ హెచ్.ఆర్. 3వ వేజ్ రివిజన్ పై చర్చలు ప్రారంభిస్తామని తెలియచేసారు.

జిల్లా కార్యదర్శులకు విజ్ఞప్తి మెమోరాండం నమూనాను మరియు పోస్ట్ కార్డు మ్యాటర్ను వాట్సాప్ ద్వారా పంపించాము. కావున మెమోరాండంలను జిల్లా లెటర్ ప్యాడ్పై టైప్ చేసి సంబంధించిన జి.ఎం.లకు సమర్పించగలరు. మరియు అందరిచే పోస్టు కార్డు వ్రాయించి ది. 17-02-2024న ప్రధాన మంత్రి ఆఫీసుకు పంపించగలరు. ఇది చాలా ముఖ్యమైనది.

Scanned with OKEN Scanner

II) బి.ఎస్.ఎన్.ఎల్.లోని దివ్యాంగులైన ఉద్యోగులకు 12 క్యాజువల్ లీవులు కాకుండా అదనంగా 4 స్పెషల్ క్యాజువల్ లీవులు ఇవ్వడానికి కార్పొరేట్ ఆఫీసు తేది.29-01-2024న ఉత్తర్వులు జారీ చేసింది. అంటే వారు 16 రోజులకు క్యాజువల్ లీవుకు అర్హులు. చాలా రోజుల తర్వాత ఒక మంచి ఉత్తర్వును ఇచ్చింది.

III) తేది. 25-01-2024న హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశము కా॥ కృష్ణం రాజు గారి అధ్యక్షతన జిల్లా యూనియన్ ఆఫీసులో జరిగినది. ఈ సమావేశానికి సర్కిల్ అధ్యక్షులు, కార్యదర్శి, బ్రాంచ్ కార్యదర్శు లు, జిల్లా సర్కిల్ కార్యవర్గ సభ్యులతో పాటు సీనియర్ నాయకులు కూడా హాజరైనారు. కా॥ వి.కె. మూర్తి జిల్లా కార్యదర్శి ప్రస్తుత పరిస్థితులలో జిల్లా నిర్మాణ మరియు సభ్యుల సమస్యల గూర్చి వివరంగా తెలియజేశారు. అదే విధంగా పెండింగులో వున్న సమస్యల గూర్చి వివరించారు. ఆ తరువాత జిల్లా కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు కూడా తమ తమ పరిధిలో పెండింగ్ సమస్యల గూర్చి తెలియజేశారు. జిల్లాలో కొందరు అధికారులు ఒక యూనియన్‌కు వత్తాసు పలుకుతూ మెంబరుషిప్ మార్చడానికి అడ్వాన్స్‌గా సంతకాలు చేసి ప్రోత్సహిస్తున్నారని వారిలో వారికి తగువులు పెట్టడం మిగరా వారిపై రుద్దటానికి ప్రయత్నిస్తున్నారని చెప్పారు. సర్కిల్‌కార్యదర్శి మాట్లాడుతూ జిల్లాలో అడ్మినిస్ట్రేషన్ నిద్రావస్థలో వున్నదని న్యాయమైన సమస్యలు పరిష్కరించకుండా కాలాన్ని గడుపుతున్నారని అది బి.ఎస్.ఎన్.ఎల్.కు మరియు సభ్యులకు దోహదపడదని చెప్పారు. కార్పొరేట్ ఆఫీసు చెప్పినా అధికారులు మొండిగా కక్షసాధింపు చర్యలకు దిగుట సరికాదని చెప్పారు. ఇక్కడి అధికారులు ఔట్ సోర్సింగ్ విధానాన్ని ఎక్కువగా ప్రాధాన్యమిస్తూ, కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించుటలో జాప్యం సహించరానిదనిచెప్పారు. ముఖ్యంగా 3వ వేజ్ రివిజన్‌పై పెద్దగా ఏమీ జరుగుటలేదని, 4జి లేకుండా రెవెన్యూ పెంచాలని సలహాలు ఇస్తూ క్రింది స్థాయిఉద్యోగులపై వత్తిడి పెంచుతున్నారని చెప్పారు. మరియు న్యూ ప్రమోషన్ పాలసీపై ఏమి అభివృద్ధిలేదని చెప్పారు. పరీక్షలు నిర్వహించుటలో కార్పొరేట్ ఆఫీస ఫీల్డ్ రియాల్టీని గుర్తించకుండా నామమాత్రంగా పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ట్రేడ్ యూనియన్ల సమ్మెకు మద్దత్తుగా కాల్ అటెన్షన్ కం ప్రొటెస్ట్ వీక్ కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర యూనియన్ తెలియజేసిందని, ఆకార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కా॥ లక్ష్మయ్య కోశాధికారి వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

IV) తేది.25-01-2024న కార్పొరేట్ ఆఫీసు 2021-22 సం॥లకు గాను 50% ఇంటర్నల్ కోటాలో టి.టి. పరీక్ష నిర్వహిస్తామని తెలియజేశారు. దాని ప్రకారము దేశంలోని17 రాష్ట్రాలలో ఖాళీల వివరాలు ఇచ్చినారు. దేశం మొత్తం(17 సర్కిల్స్) లో ఖాళీలు 586 (ఒ.సి. 450, ఎస్సీ 80, ఎస్టీ 56) పి.డబ్ల్యూ.బి.డి. 16, ఇక మన రాష్ట్రంలో మొత్తం ఖాళీలు 11 (ఒ.సి.5, ఎస్సీ1, ఎస్టీ5, పి.డబ్ల్యూ.బి.డి.1) అవి కూడా మూడు జిల్లాలోనే వున్నవి. (1) హెచ్.టి.డి.8 (ఒ.సి.3, ఎస్సీ 0. ఎస్టీ 5, పి.డబ్ల్యూ.బి.డి.1) (2) సంగారెడ్డిలో 2, (ఒ.సి.1, ఎస్సీ1, ఎస్టీ 0) (3) ఖమ్మంలో 1 (ఒ.సి.1, ఎస్సీ 0. ఎస్టీ 0, పి.డబ్ల్యూ.బి.డి.0) పరీక్షా తేది, అప్లికేషన్ తేది తర్వాత తెలియజేస్తారు

భవదీయుడు

(ఎ. రాజమౌళి)
సర్కిల్ కార్యదర్శి



Scanned with OKEN Scanner